దక్షిణవియత్నాం జాతీయవిముక్తి సంఘటన

[దక్షిణ వియత్నాంలో అమెరికా కీలుబొమ్మ దినదీం వియంతృత్వానికి వ్యతిరేకంగా అక్కడ సాగుతున్న ప్రజా పోరాట స్వరూప స్వభావాలను ఈ వ్యాసం వివరిస్తోంది]

దక్షిణ వియత్నాంలో చెదురు ముదురుగా జరిగే ఘర్షణలు, పోరాటాల్ని సూచ్చి దిన పత్రికలలో వార్తలు వస్తుంటాయి. వాస్తవానికి ఈ వార్తలు దక్షిణ వియత్నాంలో నిజంగా జరగుతున్న పరిణామాల్ని సూచ్చి ముఖ్యంగా అమెరికా జోక్యాన్ని తుదముట్టించి స్వేచ్ఛా, ప్రజాస్వామ్య పాలనకై జరుగుతున్న ప్రజా పోరాట బలాన్ని సూచ్చిగాని పాక్షికంగానైనా తెలుపడంలేదు.

దక్షిణ వియత్నాంలో ప్రజల స్వేచ్ఛా పోరాటం విజయవంతం కావడానికి సమస్త ప్రజలూ ఐక్య సంఘటనలో సమీకృతులు కావడం ప్రధానాంశం. ఈ ఐక్య సంఘటన పేరు "దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన. 1960 డిసెంబర్ 20 వ తేదీన ఇది ఆవిర్భవించింది. ప్రతి రాష్ట్రంలోనూ, జిల్లాల్లోనూ కమిటీలుగా ఏర్పడి ప్రజా ప్రతిఘటనకు నాయకత్వం వహించి నడపడం ఈ ఐక్యసంఘటన కార్యక్రమం.

ఈ సంఘటన ఏర్పడినప్పటి నుండి నేటి వరకు దినదినం పాలన ప్రతిఘటన తీవ్రరూపం దాల్చుతూ వచ్చింది. నేడు దినదినం పాలన సైగాన్‌కు, పెద్ద పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమై యుండగా, మిగతా దేశంలో ఎక్కువభాగం విముక్తిదళాల పలుకుబడిక్రింద వున్నాయి. విముక్తి పొందిన అనేక వందల గ్రామాలు పెద్ద పెద్ద కుండలాల క్రింద వున్నాయి. పట్టణాల్లో ఎక్కడ కాలుపెట్టడానికి దినదీం అధికారులు ధైర్యం చేయలేదు. పరిపాలనా దినదినం గస్తీ కేంద్రం ఒక్కటికూడా కాలకల్పటం సాధ్యంకాదు. విముక్తిదళాల కంట్రోల్ క్రింద వున్న పురికొన్ని ప్రాంతాలున్నాయి. ఇక్కడ మాత్రం దినదినం గస్తీ కేంద్రాలు కొన్ని యిప్పటికీ వున్నాయి. మరికొన్ని ప్రాంతాలున్నాయి. ఇక్కడ విముక్తి దళాలురాత్రిపూట విహారం చేసి వుంటే దినదినం సైన్యాలు పగటిపూట గస్తీ తిరుగుతుంటాయి. మరికొన్ని కేంద్రాలలో ప్రజలు దినదినం పరిపాలనకు ఉద్వాసన చెప్పారు. కాని ఇక్కడ విముక్తి సంఘటన యింకా కాలూనలేదు.

దాదాపు ఉత్తరేటులోనే అదిలో సంఘటితులైన ప్రజలు నేడు విజయవంతంగా పోరాటం నడుపుతున్నారు. ఈ పోరాటంలో ప్రజలు దాదులెప్పుడు పట్టుబడ్డ అమెరికన్ ఆయుధాలతోనూ, లేదా దినదినం పక్షాన్ని వదలివస్తున్న సైనికులు పట్టుకొచ్చిన ఆయుధాలతోనూ పోరాటం సాగిస్తున్నారు. 1961 సెప్టెంబర్‌లో సైగాన్‌కు 60 మైళ్ళ దూరంలోవున్న ఒక శాస్త్రి ముఖ్యపట్టణమైన భోధాన్ పై దాడిజరిగింది ఇది మూడో మూడు నిముషాలపాటు సాగినదాడి. ఈదాడిలో అన్నిరకాల ఆయుధాలు మొత్తం 400 విముక్తిదళాలకు పట్టుబడ్డాయి. 1962 ప్రారంభంలో త్రాంగ్‌సుప్ అనేప్రాంతంపై జరిగిన దాడిలోకూడా విముక్తిదళాలకు ఏగతమైనఆయుధాలన్నీ గాని వెయ్యింటికి పైగా పట్టుబడ్డాయి. ఒక్క ఆయుధాల విషయంలో గాదు. విముక్తిదళాలకు అవసరమైన తదితర సామాగ్రి అంతకూడా ఈ విధంగా పట్టుబడ్డదే.

ప్రజా పోరాటం యింత మహోధృతంగా పొగుతున్న సమయంలోనే జాతీయవిముక్తిసంఘటన గత ఫిబ్రవరి 16నుండి మూడురోజులపాటుమహాసభజరుపుకున్నది. మహాసభ ఒక గ్రామంలో జరిగింది. లైటింగ్ ఏర్పాట్లతో, లౌడ్ స్పీకర్ ఏర్పాట్లతో ఒక భవనంలో జరిగింది. విజయనిలాజరగడల, విముక్తి ప్రాంతాలబలాన్ని సూచిస్తుంది. మహాసభ క్లిష్టమైన సమాలోచన చర్చల వివరాలను ఎప్పటికప్పుడు జ్ఞానిక ప్రజలకు రేడియో స్పీకర్స్ ద్వారా తెలియచెప్పడం జరిగింది.

ఈ విధంగా దక్షిణ వియత్నాం ప్రజాపోరాటం నానాటికి బలాపేత మవుతూంది ఏమంటే ఈ పోరాటం, అమెరికా నయా వలస వాదులకు, దేశంలో ప్రజలచే బహిష్కృతులైన భ్రష్టుపట్టిన దినదీమ్ నియంతృత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న జాతీయ పోరాటం. పోరాటం యొక్క ఈ బృహత్ లక్షణం జాతీయ విముక్తి సంఘటనలో ప్రతిబింబించింది.

జాతీయ విముక్తి సంఘటన మహాసభకు వచ్చిన ప్రతినిధులలో సంఘటనలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీలకుచెందిన వారున్నారు. ఆ పార్టీలు ఇవి మేధావులు, చిన్నరకం వ్యాపారస్తులతో 1944 లో ఏర్పడ్డ డెమోక్రటిక్ పార్టీ, 1961 లో ఏర్పడ్డ రాడికల్ సోషలిస్ట్‌పార్టీ (సైగాన్, తదితర పట్టణ కేంద్రాలలోని మేధావులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. తటస్థనీతిని బలపరుస్తుంది.) పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ(ఈ పార్టీ 1962 లో ఏర్పడ్డ కార్మిక--రైతు ఉద్యమం, మిలిటెంట్ మేధావులకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

బయటగాక, సాంఘిక మతసంస్థల నుండి, ఆసియా-ఆఫ్రికా సంఘీభావ సంఘంనుండి, శాంతి సంఘాలనుండి, రచయితల, పాత్రికేయుల సంఘాల నుండికూడా ప్రతినిధులు ఈమహాసభకువచ్చారు. అంతేగాక దక్షిణ వియత్నాంలోని ప్రతి రాష్ట్రానికి, పెద్ద పట్టణాలకు ప్రాతినిధ్యంవహించే ప్రతినిధులుకూడ వున్నారు. వీరిలో, చిన్న వ్యాపార వర్గాలకు, వైద్య, ప్లీడర్ల, మతాధికార కృత్యులకు సంబంధించిన వారు. రైతాంగ వర్గంనుండి మత్స్యకారులనుండి, విముక్తి దేశాలకుచెందిన వారు చివరకు దినదీమ్ సైన్యంలోని మాజీ ఆఫీసర్లుకూడా వున్నారు.

జాతీయ విముక్తి సంఘటన యొక్క ఈ బృహత్ ప్రాతినిధ్య లక్షణాన్ని మనం, మహాసభ ఎన్నుకున్న కార్యనిర్వాహకవర్గంలోకూడ చూడవచ్చు.

జాతీయవిముక్తి సంఘటన కేంద్ర కమిటీఅధ్యక్షుడు గయన్ హువాధాన్. ఈయన సైగాన్‌లో ప్రముఖ లాయరు. ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా సాగిన ప్రతిఘటనోద్యమంలో ఈయన పాల్గొనక పోయినా, 1950మార్చిలో సైగాన్‌లో ఫ్రెంచివాళ్ళకు సహాయంగా అమెరికా యుద్ధనౌకలు దిగిన ప్పుడు అందుకు వ్యతిరేకంగా పెద్ద ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ధాన్‌ను ఫ్రెంచివారు శిక్ష అరెస్టు చేసి ప్రవాసం పంపారు. 1952 లో ఈయనను వియత్నాం ప్రజాసైన్యం విముక్తిచేసింది తిరిగి ఈయన సైగాన్‌లో లాయర్ వృత్తి స్వీకరించారు. కె సీ వా ఒప్పందాలపై సంతకాలు చేశారు. శాంతిఉద్యమంలో పాల్గొంటున్నందుకు తిరిగి ఈయన్ని అధికారులు అరెస్టుచేశారు. మరల ఈయన్ను, ఇతర పైదీలను 1961 అక్టోబర్‌లో గెరిల్లాలు విముక్తి చేశారు.

ఉపాధ్యక్షుడు వాన్‌కుంగ్

విముక్తి సంఘటన కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఫంగ్‌వాన్ కుంగ్. ఈయన పారిస్‌లో శిక్షణ పొందిన ప్రసిద్ధ డాక్టర్. ఫ్రెంచి దురాక్రమణ సైనిక వైద్య దళంలోకి ఈయన్ను చేరాలన్న ఫ్రెంచివలసదార్ల యత్నాన్ని 1948 లో తప్పించుకున్నవారు వాన్ కుంగ్. ఈయన ప్రజా ప్రతిఘటనను బలపర్చారు.

కేంద్ర కమిటీలోనుకూడా ఉపాధ్యక్షుడు వోచికాంగ్. ఈయన చాలకాలంగా విప్లవవాదిగా వుంటున్నారు. సైగాన్ లోని కార్యకర్తలకు. ఈయన్ను ఫ్రెంచి వాళ్లు పాలోకాండర్ నరకకూపంలో జీవితాంతం ప్రవాసం పంపారు. 1945 విప్లవం తరువాత ఈయన విముక్తి చేయబడ్డారు.

కేంద్ర కమిటీలో రాడికల్ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గుయన్ లెక్‌హీన్, డెమోక్రటిక్‌పార్టీ ప్రధాన కార్యదర్శి హువాన్‌టాన్‌ఫాన్, యింకా యితర అనేక ప్రజాసంస్థల, మత నాయకులు వున్నారు.

కేంద్ర కమిటీకి ఎన్నికైనవారిలో "రాడ్" మైనారిటీ ప్రజల ప్రముఖ నాయకుడైన బీఅలివోకూడావున్నారు. ఫ్రెంచి సైన్యంలో ఈయన లోగడ ఒక ఉద్యోగిగా పనిచేశారు. 1945 ఆగస్టులో ఈయన విప్లవోద్యమములో చేరారు. అప్పట్లో ఫ్రెంచి సైన్యానికి పట్టుబడ్డారు. జైల్లో నానా చిత్రహింసలకు గురైనారు. మరణశిక్ష విధింపబడింది. కాని ప్రజలలో ఆయనకున్న ప్రభావంవల్ల మొదట పలుకుబడిమూలంగా అలివోను ఉరితీయడం సాధ్యంకాక పోయింది.

మహాసభ విధాన ప్రకటన

పదిహేను రోజులక్రిందట అనంతరము మహాసభ ఒక కార్యక్రమాన్ని, విధాన ప్రకటనను ఆమోదించింది. దర్శన సౌలభ్యంకోసం మహాసభకు నెలరోజులముందు 10 అంశాలగల ఒక విధాన ప్రకటన ప్రకటింపబడింది. ఇది, ప్రజలపై దినదీయ్ తలపెట్టినయుద్ధానికి స్వస్తి చెప్పవలసిందిగానూ, దక్షిణ వియత్నాంనుండి అమెరికా జోక్యం దూరీ సేవలను వైదొలగవలసిందిగానూ కోరింది. కొత్త పార్లమెంటుకు ఎన్నికలు జరగాలని కోరింది. ఈ ఎన్నికలు, అధ్యక్ష ఎన్నికా స్వేచ్ఛగా జరగాలని మోసరహితంగా ఎన్నికలుండాలని, కాన్సెంట్రేషన్ క్యాంపులు రద్దు కావాలని, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, దినదీంకుటుంబఆర్థికగుత్తాధికారానికి స్వస్తి చెప్పేందుకు చర్యలు తీసుకోవాలని, శాంతి, తటస్థ వైదేశికనీతిని అమలు పర్చాలని ఆ ప్రకటన డిమాండ్ చేసింది

మహాసభ ఆమోదించిన ప్రకటనలో భూ సంస్కరణల విధానంగూర్చి ఇలా ప్రస్తావించబడింది: "సామ్రాజ్యవాదులకు కాచేదార్లుగా వ్యవహరించిన భూస్వాములకు భూమిపై వారికి వున్న యాజమాన్యపు హక్కును మహాసభ గుర్తిస్తోంది, అయితే, భూమి సక్తా రేట్లను తగ్గించి, రైతులకాలు హక్కుల్ని గ్యారంటీ చేయాలన్న విముక్తి సంఘటన వ్యవసాయ సంస్కరణల విధానాని, ఈ భూసాములు అమలుపరి, తీరాలి. భవిష్యత్తులో ఏర్పడే జాతీయ మిశ్రమ ప్రభుత్వం సంప్రతింపుల ద్వారా సరసమైన ధరలకు భూస్వాములవద్దనుండి కొంత భూమిని కొనుబడి చేసి, పేద రైతాంగానికి పంచి పెడుతుంది. భూస్వాములు వర్తక, పరిశ్రమల్లో ప్రవేశించేందుకు సాయపడుతుంది. విముక్తిసంఘటనలో దేశభక్తిగల భూస్వాములు మాత్రమే సభ్యత్వంస్వీకరించవచ్చు."

విముక్తి కేంద్రాలైన, ప్రజలపైన దాడులలో పాల్గొనని దినదీంసైనికులు లేదా విచ్ఛిన్నంగా ప్రభుత్వ సైన్యం నుండి విడివడి లేదా ప్రతిఘటనకు పూనుకొని సైనికులు పోరాటం ముగిసిన వెంటనే విముక్తి గావింపబడ్డారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు, వారి ఏజెంట్లకూ వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లలో పాల్గొన్న సైనికులకు, అధికారులకు విముక్తి సంఘటన అండగా నుండడమే గాకుండా సత్వర సహాయం అందజేస్తానని హామీ యిస్తోంది.

దక్షిణ వియత్నాంలో ఇంకా సేమాత్రం రక్తపాతం జరగకుండా, అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించేందుకు తద్వారా పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు మహాసభ తన ప్రకటనలో యిలా స్పష్టంచేసింది.

"ఇప్పటివరకూ దక్షిణ వియత్నాం ప్రజల న్యాయసమ్మతమైన కోర్కెలను చెవిని పెట్టడంలేదు. అమెరికన్ సామ్రాజ్యవాదులు, వారి ఏజెంట్లు గనుక తమ రక్తపిపాసను పెంచుకొని దురాక్రమణకు దొరకొంటే దక్షిణ వియత్నాం ప్రజలూ, జాతీయవిముక్తి సంఘటనా అన్నివిధాల పోరాటానికి పూనుకుంటుంది. దేశాన్ని రక్షించేందుకు తుదకంటా పోరాటం సాగించేందుకు అన్నిరకాల దుర్మార్గాలకు పూనుకొంటుంది దక్షిణ వియత్నాంను విముక్తి చేస్తుంది. స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించి, తద్వారా విప్లవోహులైన నియంతలకు సంపూర్ణంగా ఉద్వాసన చెప్పుతోంది."

ఇండోచైనాలో తటస్థప్రాంతాన్ని ఏర్పర్చాలనికూడా విముక్తి సంఘటన కార్యక్రమంలో ఒకపేలుపు. ఈ తటస్థ ప్రాంతంలో దక్షిణ వియత్నాం, కాంబోడియా, లావోస్‌లు వుంటాయి. ఈ ప్రాంతం ఏ దేశంలోనూ కలసి సైనిక సంధిలో చేరకూడదు. నిర్బంధ రహితమైన, మరణులేని సహాయం ఏ దేశంనుండివచ్చినాతటస్థప్రాంతంలోని దేశాలు స్వీకరిస్తాయని ఆ ప్రకటనలో వుంది.

విశాలాంధ్ర

"రాక్షసప్పగలు"

"షావుకార్లు సారా అమ్మి ఊరికి మొగుళ్ళవుతున్నారు. పోలీసులు మామూళ్ళు దండుకొని వాళ్ళకి గులాములుగా, కూలీలకి యమలాళ్ళవుతున్నారు. పత్తిలోంచి నూలు తీసినట్లు స్లీపర్లు సారాలోంచి ఫీజులు వడుకుతూ దుక్కిబలుస్తున్నారు. గుమాస్తాలంతా తినమరిగి పోతిరిస్తున్నారు."

అనుకొంటుండగా ఇరవయ్యేళ్లుగా మేజిస్ట్రేటు పదవి నిర్వహిస్తున్న ఒక విద్యాధికుడూ బాధ్యత తెలిసినవాడూ. మరి, తా నేంచేస్తున్నాడు? తన తోటి మేజిస్ట్రేటు ఏం చేస్తున్నాడు?

'ఎట్టు-షైక్ ఎట్టు!'

'ఉండు-షైల్లో ఉండు!'

న్యాయం కాలుగు పాదాలా నడుస్తుంది నడవక చేసేదేమిటి? ఇది రామరాజ్యమాయె!

హుహు! రామరాజ్యం! రామబంధువులు - చేసే రాజ్యం! ఆ రాజ్యంలో "రాక్షసప్పగలు," పాళేపిరాత్రి! గబ్బు, కుళ్లు, కంపు, మత్తు, ముక్కి, మడి - ఇలాంటివి ఎన్ని మాటలు వాడుకలో వున్నాయో, అన్నిటికన్ని నిదర్శనాలు వేల సంఖ్యలో దొరికేటివిధంగా నాలుగందాలా చెడి సజావుగా సాగుతోంది. ఆ జీవితమే ఒక కటకటాలు లేని బంధీఖానాగా, అందులో కటకటాలలో బాటు అక్కడక్కడా లోన్నే అడ్డగించిన చిట్టి చీటీ మంది - బందిఖానాలు లెక్కకు మిక్కుటంగా వున్నాయి. వాటికి, మంచివాళ్ళ మా మాయుతేలేని వాళ్ళనూ, బతకలేక చెడుపనులు చేసే వాళ్ళనూ గతికలేక తాగతింకనాలాడే కేసులు కొట్టే పడుచుకొనే ఆడ మగ మసలి మసకవాళ్ళను, సరఫరా చేసేందుకు పోలీసు లున్నారు.

పోలీసుల జులుం సాగనివ్వేందుకు న్యాయస్థానాలున్నాయి. న్యాయాధికార్లు ధర్మసంకటాల శిరస్సులు త్తరించేందుకు న్యాయం ఉంది. న్యాయాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం వుంది. వలయంగోవలయాలు చక్రంలోచక్రాలు. ఒక్కణ్ణి శిక్షించేందుకు ఇంకొకడు, వాణ్ణి పెరక్కుతినేందుకు మరొకడు, వాణ్ణి వూడ్చివేసేందుకు ఇంకా ఒకడు :- ఆహా! మాత్స్యన్యాయమనే దానికి ప్రత్యక్ష ప్రమాణంగా రాజ్యం రూపొందిందిగదా! అందుకే...

"న్యాయం, ధర్మం, సత్యం మాటలు

రమణారెడ్డి

పేరించ. కాని, అంతా మాయేనని తెలుసుకో. పద్ధతే అలా ఉన్నప్పుడు, ఇందులో మనం ఏం చేసినా సరే, పాపం మనకెలా అంటుకుంటుంది? అంటుకో డానికి వీల్లేదు. పాపాలంటూ వదులుతున్నది జీవితం ఈ వాదం. కొందరం చూసీ చూడకున్నాం, విని వినకున్నాం. మరి కొందరం, చూసీ విని ఉపేక్ష చేస్తున్నాం. అయితే ఉత్తమ రచయిత అయిన రాచకొండ విశ్వనాథశాస్త్రి మనకిళ్ళనూ చెవులనూ స్వాధీనం చేసుకొని చూడకా వినకా తిప్పని పరిస్థితి కల్పిస్తున్నాడు. పారాక్రియ విక్రియాలకు సంబంధించి, కోర్టులకూ పోలీసులకూ వకీళ్ళకూ సాక్షులకూ ముద్దాయిలకూ జడ్జీలకూ అన్వయించే కథలు అదురాసి దేశానికి ఇచ్చాడు. సంసారపు కథలు కావు, ఇవి సారాకథలు. చక్కని అమ్మాయిలబ్బాయిలు చెమ్మా చెక్కాలాడుకొంటూ చెట్టాపట్టా లేసుకొంటూ సోగ్గాడా సోగ్గత్తే ఇల్లని కౌగిలి రేయీ హాయీహాయీ జాయిజాయి మంటూ కనిపించరిక్కడ. చిరిగిన దారులు పడిన చీలలో పాటమాటలలో ఎందరో పేదరాశి పెద్దమ్మలూ బోగం కోగం చాగలూ అవుపిస్తాయి. సారా కొట్టు యజమానులూ, వాళ్ళ తాబేదార్లూ, హెడ్లూ కానిస్టేబుళ్ళూ, పీయర్లూ, జూనియర్లూ అనే రెండు భాగాలుగా చీలిన వకీళ్ళూ, వృత్తికి కొత్తగా వచ్చిన వాళ్ళూ పాత పదికొక్కలూ అయిన న్యాయాధికార్లు. ఇది ఒక లోకం కండి! లోకం కిందిలోకం. అలాగా హల్కామనుషుల లోకం!

ఎంతమంది రచయితలకు, ఈ సమస్యలు వ్యక్తులుగానా తెలుసు? ఎందరికి ఇంత విషయపరిజ్ఞానం వుంది? సాదామనుషుల గుండెలూ గొంతులూ సొంతం చేసుకొని వారిదిరిపుల వకాల్తా పుచ్చుకొని ఇంత పవర్‌ఫుల్‌గా కేసును అర్గ్యూచేసిన కథకులు ఎందరు మనలో? ఈవాటి కథల్లో అక్షరగణ్యులను ముగ్ధులని ఎన్నిక చేయవలసి వస్తే, నా వోట్లు రాచకొండ విశ్వనాథశాస్త్రికి, రాచమల్లు రామచంద్రారెడ్డి, ముళ్ళపూడి వెంకటరమణకూ ఇస్తాను.

అయినా, విశ్వనాథశాస్త్రి బళ్ళకెత్తేంత కథాసామగ్రి పుట్టిస్తే చేయలేదని ఒప్పుకొంటాను "అల్పజీవి" నవలరాశాడు, కొన్నికథలే రాసివుండవచ్చు. అయితే? వాటిలో ఒక్కొక్కటి ఒక్కొక్క మాణిక్యం మూడిచెట్టు, కుక్క వంటికథలు సామాన్యమైనవేం కావు. శిల్పంలో కొత్తతెన్నులు తొక్కుతూరాసి, హాస్యంతో విమర్శకు కలిపి అపహాస్యంచేసి, ఉపదేశానికి లోబడికూడా కొంత సన్నగిల్లని చేతృత్వం స్ఫురిచేశాడు. వాటి కెంతాలే ఈ

'ఆరుసారాకథలు'

రాసి ప్రచురించమని విశాలాంధ్ర ప్రచురణాలయం వారికివ్రాశాడు లేఖ, వాళ్ళే ప్రచురిస్తామన్నారు. తెల్లటి కాగితం, చెలస్వల్పం, ఒక్క రూపాయిమాత్రమే. శ్రీశ్రీ "మొదటి మాట" అన్నీ బాగుగానే యున్నది. అయితే అదుమాత్రం ఘోరంగా నున్నది. (లూఫ్ దిద్దడంలో తప్పులు దొర్లి వాయ లేవా? కాదు. మెషీనుకు సంబంధించిన ఇబ్బందుల మూలంగా, ఈ లోపాలు ఏర్పడు

(మిగతా 6 వ పేజీలో)

యావనం దరహాసం చిందులాడే ఈ ప్రతినిధులు నేపాల్, ఇటలీ, బ్రిటన్, అమెరికా, తూర్పుజర్మనీ, సోవియట్ నుండి మాస్కో శాంతిసభకు వచ్చినవారు.

చిత్రగీతాలు

—శ్రీ కొడవటిగంటి

పైవేటు పత్రికలు

పత్రికలు ఆధునికజీవితంలో అవసరాలకింద మన అవుతున్నాయి. వార్తాపత్రికలమాట చెప్పనే అవసరంలేదు. రేడియోలు రోజుకు అనేక పర్యాయాలు వార్తలు ప్రసారం చేస్తున్నప్పటికీ ప్రతి ఉదయమూ ఎన్నో లక్షల మంది ఆంధ్రలో వార్తాపత్రికలు చూస్తూనే ఉన్నారు.

వార్తాపత్రికలమాట అటుంచి, సారస్వత, సాంఘిక, కళాదిక విషయాలను గురించి తెలుసుకోగోరేవారు కొన్ని దశసహస్రాల సంఖ్యలో ఉంటారు. కథలూ నవల్లానికి విషయాలూ, సినిమా కబుర్లూ, స్త్రీల పసుపుకుంకుమలు గురించి చర్చలూ, రాజకీయ పేధ్యవాక్తులూ, సాహిత్యవిమర్శలూ మొదలైనవాటిలో వీరికి ఆసక్తి. వీరు మాస, పక్ష, వార పత్రికలు చదువుతారు. పిల్లలకూ, స్త్రీలకూ, రాజకీయపక్షాలకూ ప్రత్యేక పత్రికలున్నాయి. స్థానిక విషయాలు చర్చించేటందుకు స్థానిక పత్రికలున్నాయి. దబ్బు పెట్టికొనో అవుపు తెచ్చుకునో, లైబ్రరీ రీడింగు రూములకు వెళ్ళో ఈ పత్రికలన్నిటినీ జనం చదువుతున్నారు. ఈ చదవటం ప్రజల నిత్యావసరాలలో ఒకటి.

గడిచిన సంవత్సరాలలో పత్రికా ప్రచురణలో ఎటువంటి మార్పులు రచనశీలి కేమీ కాళ్ళరాలేదు. లాభం కోరని ఔత్సాహికులు ప్రారంభించిన పత్రికల సంఖ్య పదిలేద్దాం — సాహితి, సఖి, జ్వాలవంటి సాహిత్య పత్రికలు అసంఖ్యాకంగా వచ్చాయి.

కాని వీటిలో కొన్నిటికి అమ్మకాలు కూడాలేవు. వీణ, మహతి, ఉదయిని లాంటి పత్రికలు కొన్ని అమ్మకపుటి, వాటిమీద లాభాలు రాలేవు. వస్తుంభాయమని పించినప్పుడు వాటిని నిలిపివేశారు. ఆకాలపు పత్రికలలో లాభసాటిగా అమ్మకపత్రికలు బహుకొద్దిరికి, చిత్రగుప్తా అయివుంటాయి. కాని అవి చెప్పుకోదగినంత సాహిత్య సేవ తలపెట్టలేదు.

ఆంధ్ర శేషగిరిరావు గారి "ఆంధ్రభూమి", శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారి "ప్రబుద్ధాంధ్ర" చెప్పుకోదగిన ప్రయత్నాలు. పెద్దగా పెట్టుబడిగాని స్తోమతగాలేని వ్యక్తులు, సుశుంకిషితో ఈ పత్రికలు నిరర్థకపత్రికలు ఆశ్చర్యంగా నిలబడటానికి యత్నించాయి. దీనికి ఒక్క పుస్తకరం ముందుగానే కాశా శ్రీరామశాస్త్రి గారు బందమునుండి కాందరు ప్రచురించటమూ, తరవాత నాగేశ్వరరావు పంతులుగారు భారతిని ఆరంభించటమూ ఈ రకం ప్రయత్నాలు కావు. కారదగాని, భారతిగాని లాభసాటిగా నడిచే అవకాశం ఏనాడూ లేదు. అవి బృహత్కార్యాలు.

ప్రబుద్ధాంధ్ర పరవడిలో ఆంధ్రదేశమంతటా ఒంటరిగార్భక్షిలో అనేక సాహిత్య పత్రికలు పెరుకకి కొంతకాలం నడిచి నిలిచిపోయాయి విధానంలో పత్రిక నడపగల వాడికే ఈ నాడు సాహిత్య పత్రికనైనా నడిపే అవకాశం వుంది. అట్టలమీద ఆకర్షణీయమైన రంగు బొమ్మలూ, కథలకు బొమ్మలూ, మంచి పాఠకోపకాలూ, వంపులూ, వేలూ కమ్మరిస్తూ కథల పోటీలూ, అమ్మకపెట్టుబాటికి కోటికి యంత్రాలూ — ఈ హంగులుంటే పత్రికలలో ప్రభుద్ధాంధ్రలాటి పత్రికలు ఎక్కడ పోటీ పడగలవు?

ఈ వాతావరణంలో పత్రికా నిర్వహణ దక్షత అనేకాన్ని కొలిచే సాధనాలు లేకుండా పోయాయి పత్రిక అమ్మకాల పెరుగుదల సంపాదకుడిసామర్థ్యంమీదగాక, కేవలం అమ్మ

(మిగతా 6 వ పేజీలో)

వ్యంగ్యచిత్రాలు



ఇడ్లీ కాఫీ పార్

మానవులకంటె మనమే గొప్ప. — 'ఎందుకని?'
"ముందు అంతరిక్షయాత్ర చేసిన భాగ్యం మనజాతికి గదా దక్కింది."



"ఏమిటిది? కుండమీద కుండ పెట్టావు?"
"కొత్తరకం పొయ్యి కదండీ వారం రోజులకూ సరిపడ ఒకేసారి వండేస్తున్నాను"

ఇది వర్షాకాలం కదూ!

"తిమ్మరుసుధీశక్తి, కృష్ణరాయనికీర్తి"ని చాటిన

'మహామంత్రి తిమ్మరుసు'

రాయలయుగం 'ఆంధ్రుల స్వర్ణయుగం'మని మహాకవులు, చరిత్రకారులు కీర్తించారు. నాడు దక్షిణ భారతంలో సుస్థిర శాంతిని నెలకొల్పి, కళలను పోషించి 'ఆంధ్రభోజుడు'గా అఖండకీర్తి కార్జించిన శ్రీకృష్ణదేవరాయలు, రాయల వంతివానిగా తీర్చిదిద్ది, అతనిని కంటికి రెప్పవలె కాపాడి, మహాదాశయ ప్రభావితుడై చరించిన మహామాత్యుడు తిమ్మరుసులు అపూర్వ నిర్మాతలు.

కాని రాజనీతి నిష్ఠుర భూయిష్ఠ మయినది. దీనికి పంథయం లోనైనప్పుడు 'కృతజ్ఞత' మటుమాయ మవడంలో ఆశ్చర్యంలేదు. మరదృష్టవశాన ఈ రాజనీతి విశారదులమధ్య - కాదు, తండ్రి తుమారులమధ్య - జోక్యమయిన దుష్పరిణామ జరిగి, వారి భావి తరాలవారిని కూడా తీవ్రమయిన విచారంలో ముంచివేస్తున్నది.

కథా ప్రారంభ కాలం నాటికి శ్రీకృష్ణదేవరాయలు (ఎస్. టి. రామారావు) అల్పాతంగా వుంటున్నాడు. రాజ్యలుబ్ధుడైన వీరనరసింహదేవరాయల (కృష్ణరాయల అన్న) వారసుడు తిమ్మరుసు అరవిని శాపాడుతున్నాడు.

శ్రీకాకుళంనుండి వచ్చిన నర్తకీమణి చిన్నాదేవి (ఎల్. విజయలక్ష్మి) నాట్యానికి, మాటవేషంలో రాయలు వైణికత్వం వహించాడు. ఈ కళా రాధకు లిటువుడు పరస్పరాకర్షకులయ్యారు. రాయలు చిన్నాదేవిని వివాహ మాడాడు.

రాజ్య సంరక్షణకు గాను, కర్ణాటక సేనపతి రాజు వీరభద్రాయల రాయల కుమార్తె తిరుమలదేవి (ఎస్.వరలక్ష్మి)ని పట్టపు రాణిగా శ్రీకృష్ణరాయల వివాహమాడ్డాడు. రాజ్యభిషేకాన్ని ఏకాలంలో తిమ్మరుసు జరిపించాడు.

అంతకుముందే (వీర నరసింహులు శాలంలో) తన చేత కృష్ణానదివరకు తరుమబడిన కళింగరాజు గజపతి, కానీపుత్రుడని తన్ను నిందించటాన్ని సహించలేక రాయలు కళింగ దిగ్విజయయాత్రకు వెళ్ళాడు. త్రోవలో కొండపల్లి దుర్గంలో గజపతి (ముక్కామల) కుమార్తె అన్నపూర్ణ (దేవి) రాయలను చూచి, ఆతనిని ప్రేమించింది.

తనకు సాయం రమ్మని గజపతి, మిత్రులయిన 16 మంది పాత్రధారులకు జాబులు వ్రాస్తాడు. కాని తిమ్మరుసు భేదోపాయం విజయమైనందున గజపతి చేరినే పాత్రులు కథంగా.

తిమ్మరుసు లోగడనే కోరియున్నట్లు రాయలకు అన్నపూర్ణ నివ్వడానికి గజపతి విధిలేక అంగీకరించాడు.

కాని శోభన గృహంలో రాయలను కట్టు పెట్టించాలని అన్నపూర్ణ మనవినియోగించ దలచిన గణపతి విఫలుడౌతాడు. పశ్చాత్తప్తుడైన అన్నపూర్ణను రాయలు, తిమ్మరుసు లాదరించారు.

అన్ని మూరణోపాయాలు ఇలా, తిమ్మరుసు బుద్ధి వైశాద్యంవల్ల విఫలమైనందుకు గజపతిక్రుద్ధుడయ్యాడు. అరవి దూరపు బంధువు హంపీరుడు (లింగమూర్తి) అనేవాడు ఇందుకు తోడయ్యాడు. హంపీరుడు తడిగుడ్డతో గొంతులు కోసేరకం. రాజబంధువుగా విజయనగరంచేరి రాయలకు, తిమ్మరుసుకు పొయపులుకల్గించే అవకాశాన్ని వదుకుతున్నాడు

అన్నపూర్ణవల్ల రాయలకు తిరుమల రాయలు (మాస్టర్ కృష్ణ) అనే కుమారుడుకల్గాడు ఈ పిల్లవానిని కూడా తిమ్మరుసు శిక్షణకు రాయలు ఒప్పగించాడు.

బహుమతి కుల్లాసుల బాడి నెదుర్కొనటానికి రాయలు సిద్ధమౌతున్న తరుణంలో తిరుమల రాయలకు రాయలకు మధ్య పట్టాభిషేకం చేసి వెళ్లునట్లు హంపీరుడు అన్నపూర్ణను ప్రేరేపించాడు. అతని పాచిక పారింది.

యుద్ధానికి వెళ్ళుతున్న రాజు తురకొండపట్టం కట్టడం అశుభం కలించి నట్లపుకుందని తిమ్మరుసు అభిప్రాయం తెలిపాడు. కాని రాయల పట్టుదలపై తుదకంగీకరించాడు. ఇంతలో హంపీరుడు తిరుమల రాయలకు విషప్రయోగం చేసి తన పథకాన్ని దిగ్విజయం చేసుకొన్నాడు. దీనికి కారణం రాయల తిమ్మరుడు అప్పుడే తిరుమలరాయలను రాజుగా చేసి తన పౌత్రత్వం నిల్పుకో జూచినట్లు! ఈ అరోపణలో 'రాజ్యలోభం'ధ్వనించింది తిమ్మరుసుపైనే ఆ హత్యనారోపించాడు. ఆ స్థితిలో రాయలు కూడా దీన్ని అంగీకరించాడు. కన్నులు కాల్చివేయునట్లు శిక్షనిచ్చాడు.అంతలో హంపీరుని కపటనాటకం వెల్లడయింది. కాని తిమ్మరుసుకు శిక్షఅమలు జరిగిపోయింది.

ఆయనకేవలం విమాత్రంరాజ్యకాంక్ష వున్నట్లుకూడా సంకల్ప మాత్రాన కాకపోవటం స్థితిలో ఆయన మొదటి నుండి వున్నాడు. కృష్ణరాయలకంటే పూర్వం బయలుదేరి క్రింద మంత్రత్వం జరిపాడు అందులో సాళువ నరసింహరాయలు కేవలం కాలుయ, 'ఉత్ అంటే

"అప్పాజీ"గా ప్రసిద్ధిచెందిన సాళువతిమ్మరాజు (గుమ్మడి)

విరల్ ప్రొడక్షన్స్‌వారి 'మదనకామరాజు కథ'

నిర్మాత, దర్శకులు శ్రీ విఠలాచార్యగారు జూన్ 16 వ మొదలు పెట్టనయిన చిత్రాన్ని సెప్టెంబర్‌లోగా విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ పాటికిసగానికి పైగా తీయారయింది ఇదివారి ఏడవ చిత్రం.

గోల్డెన్ స్టూడియోస్‌లో తీస్తున్న యీ చిత్రంలో క్రింది ముఖ్య పాత్రలు వేస్తున్నారు. కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, శాంతారావు, రాజసాలు, రమణారెడ్డి, ముల్లాది, పెరూర్లు మున్నగు వారు నటిస్తున్నారు. మాటలు, పాటలు: సముద్రాల రాఘవాచార్య, సంగీతం: "అన్నయ్య", సంగీతం. దక్షిణామూర్తి, దర్శకత్వం: హెచ్. కృష్ణమూర్తి. దీపావళి నాటికల్లా ఈ చిత్రం విడుదల కావచ్చు.

రష్యా వ్యాయామకారులపై "కీర్తి కడియాలు"

ఎరవాన్‌లోని ఆర్మేనియన్ ఫిల్మ్ స్టూడియో సోవియట్ వ్యాయామ కారులగురించి "కీర్తి కడియాలు" అనే చలన చిత్రాన్ని నిర్మించింది. మూడు పొడ్లు ప్రపంచవిశేషంగా ప్రసిద్ధికెక్కిన ఆర్మేనియన్ వ్యాయామ కారుడు ఆల్బర్ట్ అజర్యాన్ యీ చిత్రంలో నాయకుడు. ఒక గ్రామీణ కుమారి (అజర్యాన్ కూడా చిన్నప్పుడు కుమారే) ప్రఖ్యాత వ్యాయామ కారుడై ప్రపంచ విశేష కావడం యీ చిత్రంలో యితి వృత్తం. చిత్రంలో అనేక క్రీడాదృశ్యాలున్నాయి, ప్రసిద్ధ క్రీడాకారులు యిందులో పాల్గొన్నారు.

సముద్రాల రాఘవాచారి షష్టిపూర్త్యుత్సవం

చలనచిత్రరచయితగా ప్రసిద్ధి చెందిన శ్రీ సముద్రాల రాఘవాచార్యులు గారి షష్టిపూర్త్యుత్సవం జూలై 19 న మద్రాసులో జరిగింది. మూడో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ గాధ్యక్షత వహించారు.

పలువురు నటీనటులు వారికి సంప్రదాయపూర్వకమైన సన్మానం జరిపారు.

సన్మానసంఘం తరపున శ్రీ వాగీశ్వరరావు, సింహాచలాచారులు తొడిగారు.

శ్రీ సముద్రాల వినమ్రపూర్వకంగా సన్మానానికి కృతజ్ఞతను ప్రకటించారు. తాము త్వరలో ఒక కావ్యరచన చేయనున్నట్లు తెలిపారుకూడా.

శ్రీ చేకూరి శేషరాం విందన సమర్పణం చేశారు. లీల, ఘంటసాల "జగదేకవీర" గేయాలాపనతో సన్మానోత్సవం ముగిసింది.

ఆగస్టులో విడుదల కానున్న పి. ఏ. పి. వారి "కులగోత్రాలు"లో సరోజగా కృష్ణకుమారి, రవిగా వాగీశ్వరరావు

భారత్ పిక్చర్స్ 12 వ వార్షికోత్సవం

భారత పిక్చర్స్ ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీవారు తమ సంస్థ 12 వ జన్మదినోత్సవ సందర్భంలో జూలై 27 వ తేదీ శుక్రవారం ఉదయం తమ విజయవాడ కార్యాలయంలో అల్పాహార విందు జరిపారు

అనేకమంది అభిమానులు ఫిలిం పాత్రికేయులు హాజరయ్యారు

కీర్తిశేషులైన శ్రీ బి. ఎ లింగంగారు ఈ సంస్థను 12 సంవత్సరాల క్రిందట 1950 జూలై 20 వ తేదీన నెలకొల్పారు. అప్పటినుండి ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ వచ్చింది

ఇంతవరకు ఈ సంస్థవారు 75 చిత్రాలను విడుదలచేశారు.

సినిమా పనివారికి జీతాల నిర్ణయం

కాకినాడ సినీ ఎంప్లాయీస్ యూనియన్ సాధారణ సమావేశం కార్మిక శ్వేతాధ్యక్షులవారి ఎం. కె. వి. అధ్యక్షతను జూలై 17 న జరిగింది.

"సినిమావారల జీతభత్యములు చాల తక్కువగా వున్నవి ప్రస్తుత ధరలరీత్యా జీవిత పరిస్థితులలో పోల్చినచో, సినిమా థియేటర్లలో పనిచేయువారికి వచ్చు జీతములతో బ్రతుకుట దుర్లభం

అందువల్ల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమువారు సినీ ఉద్యోగులకు కనీస వేతనములను వెంటనే నిర్ణయించి అమలు జరిపించవలసినదిగా కోరుతున్నాము" అని తీర్మానించారు.

విజయవాడ శ్రీ మూవీ సినిమాలో జూలై 22 న కాబూలీవీస్‌వారి "మంచిమనసులు" చిత్రం శతదినోత్సవం జరిగింది. సభాధ్యక్షుడు శ్రీ పి. కామేశ్వరరావు ప్రసంగిస్తున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు ఆసీనులైయున్నారు.

రాజలక్ష్మి ప్రొడక్షన్సువారి "రక్తసంబంధం"

దసరా పండుగకు విడుదల చేయబడే రాజలక్ష్మి ప్రొడక్షన్సువారి కొండవ చిత్రానికి "రక్త సంబంధం" అని పేరు నిర్ణయించబడింది ప్రస్తుతం నిర్మాణం వేగంగా సాగిపోతున్నది.

ఇందులో యస్. టి. రామారావు, సావిత్రి, దేవిక, శాంతారావు, కేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం, కె. వి. ఎస్. శర్మ నటిస్తున్నారు.

దర్శకత్వం: వి. మధుసూదనరావు, సంభాషణలు: ముళ్లపూడి వెంకటరమణ, పాటలు: ఆరుద్ర, అనిసెట్టి, నారాయణరెడ్డి, కొసరాజు; సంగీతం: ఘంటసాల, కెమెరా: సి. నాగేశ్వరరావు, కళ: కిష్టారావు. నిర్మాణం చిట్టిబాబు. నిర్మాతలు: సుందర్‌లాల్ నహతా, దూండి, విడుదల: ఈస్టిండియా.

"వేములవాడ భీమకవి"

శ్రీ జానంబా ప్రొడక్షన్స్‌వారు వేములవాడ భీమకవి జీవితాన్ని "వేములవాడ భీమకవి" పేరుగల చిత్రిస్తున్నారు. కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, శాంతారావు, రాజసాలు, రమణారెడ్డి, ముల్లాది, పెరూర్లు మున్నగు వారు నటిస్తున్నారు. మాటలు, పాటలు: సముద్రాల రాఘవాచార్య, కెమెరా: "అన్నయ్య", సంగీతం. దక్షిణామూర్తి, దర్శకత్వం: హెచ్. కృష్ణమూర్తి. దీపావళి నాటికల్లా ఈ చిత్రం విడుదల కావచ్చు.

రాక్షసప్పగలు

(3 వ పేజీ తరువాయి)

తున్నాయి కాబోలు! విశాలాంధ్ర ప్రచురణాలయంవారు గ్రంథ ప్రచురణలో అందానికి పేరుబడిన వారు. పాపం, యిప్పుడు ఆ పేరు బయవు దిగక తప్పేట్లులేదు. గ్రంథ ముద్రణంకూడా శ్రద్ధగా పెంపొందించదగిన వ్యాపారకళ అని తెలిపి ...

... అవునవును. రాచకొండ విశ్వనాథశాస్త్రిని గురించికదూ మాట్లాడుతున్నాను! ఆయనది విశాఖపట్నం. వృత్తినిబట్టి వకీలు. కథకుల్లో ఆయన గురువు ఆంధ్ర దేశాని కంతటికీ అనేక విషయాల్లో ఆది గురువైన గురజాడ అప్పారావు. ఆయన నోటి నుంచి ఈయన ఊడిపడ్డాడా అని పించేటంత సామ్యం వుంది. అదే చమత్కారం. కన్నీళ్ళను కూడా దాచుకొన్న నిశితహాస్యమూ అదే. ఉపలక్షించిన ప్రయోజనాలూ ఒకలాంటివే. అయితే, విశ్వనాథశాస్త్రి కాలం ప్రస్తుతం కాబట్టి, పాత్రత్రిథా వైఖరులతో నే గాక కావ్యవైఖరులతోగూడా పరిణయం వుండబట్టి, ఆయన కథలు మరింతదక్కగా కుదురుతున్నాయి. మరిన్ని సొంపులు మూపుతున్నాయి.

తలలోకా ఖండించివేస్తేనే కథకు ఆధునికత్వం వస్తుందనుకొనే రోజులు కూడా పోతబడ్డాయి. కథను వర్ణిస్తూ మధిస్తూకూడా కథను ఆవిష్కరించడం ఇప్పటి నాజూకు. ఎక్కడో మొదలెట్టి ఎక్కడో ముగిస్తున్నారు. స్వగతాలూ, సంభాషణలేగాక, ఉపన్యాసాలుకూడా కథా వాహకాలౌతున్నాయి. ఒండొంటిలో ఒద్దికలేని అంశాలను చిక్కిరిబిక్కిరిగా చేర్చి అందులోనుంచి ఒక రేఖాచిత్రం వంటి కథను నిరూపిస్తున్నారు. వర్ణనాసాధనం తప్ప మరేమీలేని వర్ణన పేరం నుంచిన్నీ కథ తొంగిచూడ గలుగుతున్నది. అంటే, కథకు కథాకథనమీమాంసా పూర్తిగా మారు చెందుతున్నాయి. ఈ మార్పులను పాదిస్తున్న చిరకవివాళ్ళలో రాచకొండ విశ్వనాథశాస్త్రి అగ్రగణ్యుడు చెందుతారు.

పాపి, మాయ, న్యాయం, మోసం, పుణ్యం, మోక్షం-అంటూ ఆరుకథలు ఇవి. ఒకే విషయాన్ని వివిధ కోణాల నుండి పరిశీలించగా కొన్ని పోలికల తోనూ, కొన్ని వైలక్షణ్యాలతోనూ ఐయ్యలడిన ఆయా చిత్రాలు స్వయంగా స్ట్రీడరు కావడంవల్ల ఈ సారా విశ్వరూపాన్ని చూడెకలిగారే మోగాని, మాస్తున్న స్ట్రీడర్లందరూ కథకులు కాకపోబట్టి, కథనం చేస్తున్న ప్రతిఒక్కరికీ ఇంతి ప్రజ్ఞ వుండగు కాబట్టి, రాచకొండ విశ్వనాథ శాస్త్రి అవన్యసాధ్యంగా ఈ కథలు రాయగలగారనుకొంటాను. ఒకేలాంటి పాత్రలు కనిపించవచ్చు. ఉపదంపుడనుకో వచ్చు నైవిధ్యాన లోపించిందనవచ్చు. ఎవరు ఎన్ని దోషాలు చూపబోయినా, ఈ కథలే ఎదుర్కొగలవు. ఈ పాత్రలే సమాధాన మివ్వగలవు.

తరచి చూసేట్లయితే ఏకథ కాకథ విలక్షణంగా వుంది. ఏ పాత్రకాపాత్ర వైశిష్ట్యంగా వుంది. శివరాత్రినాడు గర్భశత్రువును ఖూరీ చేస్తే వాడు కైలాసానికి పోతాడేమోనని ఖూనీని ఒకరోజు వాయిదావేసిన దాసు, కార్తి వాల్‌లో జరిగిన పరాభవానికి ప్రతీకారం జరిగేవరకూ నీళ్ళ ముడుపని అభినవ దౌపది నూనాలను ఒక ఎత్తు. అతనాజే ఆవిడగా పుట్టి వుండినట్లయితే, బ్రిటిషువాడిలో తేచిపోయి వుండేటంత ఇంగ్లీషువాడి మెప్పు తలకెక్కిన పెద్ద స్ట్రీడర్, స్వాతంత్ర్యం వచ్చాక భక్తుడూ భక్తి వైదొలగిపోయాయి. కాబట్టి డిక్టేటు చిప్పకాలాలనే హెడ్డూ మరొకటి కూడా. ద్యార్థిగా కథలూ పాటలూ గానికి, మేజస్ట్రీటు అయ్యాక నిజంతో ముఖాముఖిగా నిలుచున్నాక జంకొంకి చివరకు మామూలు దారిలోపడ్డ కుర మేజస్ట్రీటూ, యిరువైయేళ్ళ స్వాసులో మనస్సు చేతక్కి, చేతులు పడిగలై వేళ్ళు కోరలైన ఉన్మాది మేజస్ట్రీటూ ఒక తాలూలోని గుడ్డపేలికలే ఇక్కి, లాయర్లజాతి వుండ నేవుంది, నాటికీ నేటికీ కురుపులమీద తగిలాగ. బాధితులతండా ఒకటి చేరగా బోనులోనో కైలులోనో, లంచాలిస్తూనో లాభం చూపుకూనో వుంది పొట్టకోసం సోగ్రారీయాక చేతులలో నలిగిపోయిన యువతి, కడుపున బిడ్డను గోతిలో పెట్టిన వారంరోజులకే పోలీసోళ్ళ జాబుల్ని ఎదుర్యేసరికి హెడ్డుగారిమీటికి కోరెత్తిన ముత్తేలమ్మ, ఇలా ఎందరో పాత్రలు-అందరు వ్యక్తులేగాని, ఒకరికొకరుకాళ్ళుకాదు, అదే రచయితసిద్ధి.

స్వాతంత్ర్యానంతరం సాహిత్య మూల్యాలు పడిపోయాయని విలపించే "సాహిత్య విద్యార్థి" పేరిట కంకాదులకు రాచకొండ విశ్వనాథశాస్త్రి కథలు చక్కటి, గట్టి, చెంప పెట్టు!

నాగారం నియోజకవర్గ ఎన్నికల దరఖాస్తు

సూర్యాపేట, జూలై 21

నాగారం నియోజకవర్గ ఎన్నికల దరఖాస్తులపై ఆగస్టు ఒకటో తేదీన పత్రాల పరిశీలన, 18 వ తేదీన ప్రత్యక్ష విచారణ జరుగుతాయి.

ఐక్య కార్యాచరణ

(4 వ పేజీ తరువాయి)

లకు స్వస్తిచెప్పాలి. లేదా యుద్ధాలే మనల్ని మింగివేస్తాయి."

శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి

భారత సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి భారతదేశంలోని ప్రజాతంత్ర న్యాయవాద ఉద్యమంలో ప్రముఖ న్యాయకుడు. మాస్కో మహాసభను గూర్చి ఆయన విస్పష్టమైన వ్యాఖ్య చేశారు.

"నా నిర్ణయాలు ఇవి:

(1) యుద్ధము నే అంచుపై మహాత్ర మణ శక్తులు ప్రమాదకరంగా పొంచి వున్నారన్న సత్యాన్ని కానకుండా కళ్లు మూసుకో కూడదు.

2. సమగ్ర నిరాయుధీకరణ శాంతి కోసం పరితపించే శక్తుల బృహన్బలాన్ని తక్కువ అంచనా వేయరాదు.

3 అందువల్ల ఈ శక్తులన్ని కలసి ఇప్పుడు, ఎట్టి అపకారులకూ తావీయని సమిష్టి సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందంపై సంతకాలు చేయాలని అన్ని దేశాల ప్రభుత్వాలపైన వత్తిడి తేవాలి.

4. శాంతికృషిచేసే కార్యకర్తలు కేవలం శాంతినిగూర్చి సాధారణ మాటల్లో చెప్పకోరాదు, క్షేత్రస్థాయిలో, దక్షిణ కొరియాలో, కాంగోలాంటి ప్రమాదకర సమస్యలపైకూడా ఎక్కువ కేంద్రీకరించి, వాటి పరిష్కారానికి నిర్దిష్టమైన చర్యలనుకూడా సూచిస్తుండాలి.

5. ప్రపంచమంతటాగల శాంతి శక్తులకు యిదే విజ్ఞప్తి ఏదో మహా సభల సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలకు యిచ్చేటటువంటిది గాక, నిరంతర కార్యాచరణకు సంబంధించినది."

మా ప్రతినిధివర్గంలోని ఈ ముఖ్యులతో మాట్లాడినప్పుడు, ప్రతినిధివర్గం ప్రధాన సమస్యలపై విస్తృతంగా వున్నప్పటి ఈ మహాసభ, ఈ విస్తృతను మరింత దృఢతరం చేయడానికి దోహదం చేసిందని అభిప్రాయపడ్డారు.

చిత్రజగత్తు

(8 వ పేజీ తరువాయి)

యంత్రాలయినా, గెటప్ ఆకర్షణలపైనా ఆధారపడుతున్నది. సాహిత్య విలువలను పరిశీలించేవారి శాతం పెరగలేదు గాని, ఈ ఆకర్షణలకు గురి అయ్యే వారిశాతం జనంలో బాగా హెచ్చింది.

వెనుకబడివున్న మన దేశంలో ఈ పరిణామం వాంఛనీయమైనదేనని, పత్రికాపఠనం విస్తరించటానికి యిది బాగా తోడ్పడుతుందని కృప్తిపడే వారున్నారు ఇది పాక్షిక సత్యం మాత్రమే. సాహిత్య పిపాసువులకు పత్రికా అన్నదే లేకుండాపోవటం ఒక సత్యం.

మరొకవిషయం ఏమంటే, పెట్టుబడిదారీ పత్రికలలో పరిస్థితి ఏవిధంగా పరిణమిస్తున్నదీ మనం బ్రిటన్ అమెరికాలలో చూడవచ్చు బ్రిటన్‌లో లక్షల సంఖ్యలో అమ్మే పత్రికలు సయితం నష్టంవచ్చి మూసివేయటం జరిగింది. బ్రిటన్‌లోని ముఖ్య వార్తాపత్రికలన్నీ రెండుసంస్థలచేతికిందికివచ్చేస్తున్నాయి. ఈ విషపరిణామం జరగకముందే బ్రిటనులో లేబరుపార్టీ తరపున ఒకటి రెండు పత్రికలుంటే ఉండేవి కావు - అమెరికాలో డెమొక్రాట్లకుబహుళార్థిక పత్రికలున్నట్లే అమెరికాలో కూడా రీడర్ డైజెస్టు తప్ప మిగిలిన ఏపత్రికా వ్యాపారరీత్యా సుస్థిరంగాలేదని అంటున్నారు! మన దేశంలోకూడా పత్రికలు పెట్టుబడి వాతావరణానికి గురి అయినట్టయితే యిలాటి పరిణామం తప్పదు

దీనికి విరుగుడేమిటి? వ్యాపార ధర్మాన్ని అనుసరించి లాభసాటిగా నడిచే పత్రికల ధోరణి మారదు. ఎవరూ మార్చలేరు. కాని నిజమైన సాహిత్యాభిలాష గలవారు పనిపెట్టుకుని, దీక్షతో సాహిత్యపత్రికల పోషించినట్లయితే, అవి బతికి వుండటానికి ప్రయత్నించినట్లయితే చాలా ఉపయోగముంటుంది. ఇటువంటి పత్రికలు వస్తూనేవున్నాయి. గాని వాటికి తగిన ఆదరణఉండటం లేదు. ఉండినట్లయితే "అభ్యుదయ"ను నిలబడిపిన దుస్థితి కలిగేదేకాదు

మిడిమిడిజ్ఞానం

(8 వ పేజీ తరువాయి)

నుంచి వచ్చేటప్పుడుమాత్రం మూకమిళాయి క్షేత్రం మర్చిపోయేవు" అని పెద్దకోతి కోతిని బలవంతంచేసి, పంతకు పంపించింది.

ఆ పెద్దకోతి పాయంత్రం కోతులన్నింటినీ సమావేశపర్చింది. మొక్కలకు నీళ్లు పోయాల్సిన విషయం చెప్పింది. తాతకు సహాయం చేయడానికి కోతులన్నీ 'ఓ' అంటే 'ఓ' అన్నాయి. అన్నీ బకెట్టులో, చేంతాళ్ళు తీసుకున్నాయి. "చూడండర్రా! అనవసరంగా నీళ్లు తోడి పారబోయకండి! మొక్కలకు కావలసినంతమట్టుకే నీళ్లుపోయాలి! తెలిసిందా! ఊఁ! పదండి! నీళ్లు తోడండి!" అని పెద్దకోతి హెచ్చరించింది.

మొక్కల కెంతెంత నీరుపోయాలో కోతులకు తెలియులా! ఒకదానిమొఖం ఒకటి చూచుకోటం మొదలెట్టాయి.

ఇంతల్లో ఒక బుల్లికోతి ముందుకొచ్చి "నాకు తెలుసు ఎంత పోయాలో! ముందసలు ఒక్కొక్క మొక్కకు ఎంత నీరపోయాలో మనకు తెలుసుకోవాలి" అంది.

"ఎలా తెలుసుకోగలవేమిటి?"అని మిగతా కోతులన్నీ ఒక్కసారిగా అరిచాయి.

ఓహ్! యింతేనా! పెద్దకష్టమైన పనిగాదులే! ఒక్కొక్క మొక్కా కిటికీ వాటివేళ్లు పాడిగా వున్నదో తడిగా వున్నాయో చూద్దాం! వేళ్ళు పొడిగా వుంటే వాటికి నీళ్లు పోద్దాం!" అని ఆ బుల్లికోతి పరిధాన మిచ్చింది. ఈ పద్ధతి బాగుందంటే బాగుందనుకున్నాయి మిగతా కోతులు. చేతపట్టుకొన్న బకెట్లు, చేంతాళ్లూ అవతలపెట్టి అన్నీ మొక్కలమీద పడ్డాయి. చిన్నకోతులు చిన్న మొక్కలనూ, పెద్దకోతులు పెద్దమొక్కలనూ పీకటం ప్రారంభించాయి. ఆమొక్కల వేళ్ళను జాగ్రత్తగా పరిశీలించాయి. అందులో కొద్ది మొక్కల వేళ్ళ ఎండిపట్టువున్నాయి. మిగతావన్నీ తేమగానే వున్నాయి. అందుకని పెద్ద ప్రతిపాదకుండానే ఒకటో, రెండో బకెట్లు నీరు మాత్రమే తోడి ఆ మొక్కల వేళ్ళకు తడిపాయి. మెల్లగా ఆ మొక్కల పన్నిటినీ యథాస్థానంలో పాతిపెట్టాయి. తలలోగా పెద్దకోతి తోటమాలి గుడిచెవగ్గర గుర్రు పెట్టి నిద్రపోతోంది.

"చాల ఘనమైనపని చేశాంకుమాపా" అనే గర్వంతో ఆ కోతులన్నీ గుడిచెవ దగ్గరవున్న పెద్ద కోతి దగ్గరకు వచ్చాయి. అది గుర్రుపెట్టి నిద్రపోతుండేసరికి లేపకద్దని నిశ్చయించుకొని, తోటలో షికారు [illegible] మని, కోతులన్నీ వెళ్ళిపోయాయి.

దీపాలు పెట్టేవేళకు తోటమాలి తాత సంబరంతో సంతనుండి తిరిగి వచ్చాడు. తాతుతెచ్చిన మిఠాయి మూటను దింపి, దీపం వెలిగించాడు. పెద్దకోతి గుర్రుపెట్టి యింకా నిద్రపోతూనేవుంది కోతిని నిద్ర నుండి లేపి మిఠాయి పెట్టాడు.

"మొక్కలకు నీళ్లు పోశారా!" అని అడిగాడు.

"ఓ, మావాళ్ళకు పని అప్పచెబితే చేయకుండా వుంటారా! అందులోనూ నీ పని!" అని నీళ్ళు పోసినట్లుగానే చెప్పింది.

"పద, పోయి చూసివద్దాం" అని లాంతరు తీసికొని తోటలో మొక్కలను చూడటానికి బయలుదేరాడు ముసలితాత.

ఎక్కడి మొక్క లక్కడ వాడి వున్నాయి. కొన్ని మొక్కలు పడిపోయివున్నాయి. చేతులారా పెంచిన మొక్కలు చచ్చిపోయాయి. ఈ 'కోతి పని' మానిన తాతకు "తెల్లవారితే రాజుగారికి ఉరిశిక్ష తప్పదు" అనే గుర్తొచ్చి, గుండె ఆగి అలాగే చచ్చిపోయాడు. పెద్దకోతికి, తాత ఎందుకు చచ్చిపోయాడో తెలియలా!

బాలబా-మిడిమిడి జ్ఞానంతో ఏ పని చేయకూడదు. ఏ పనైనా ఎంతో మంచిగా చేద్దామని తలపెట్టవచ్చు. ఆ పని ఎలా చేయాలనే దాన్ని గురించి తెలుసుకున్న తర్వాతనే మొదలెట్టాలి.

(ప్రాచీనాంధ్ర కథ ఆధారంగా)

"Wanted Influential and Experienced Agents for our offset Pictorial Calendars on very attractive terms and Special Bonus Scheme. Write to Bela Calendar Corpn., P B No 1363, Bombay-1."
Correspondence in English.



REY - ROGAS & Co.,
23 A, Anand Nagar, BOMBAY - 26.